## పంచాయతీ నిధుల దుర్వినియోగంపై సర్పంచ్ చెక్ పవర్ రద్దు

**కూనవరం,పెన్ పవర్,ఫిబ్రవరి 5.**కూనవరం మేజర్ పంచాయతీ నిధుల దుర్వినియోగం 25లక్షల54వేల258 అభియోగం తేలడంతో మేజర్ పంచాయతీ సర్పంచ్ మల్లంపల్లి నాగసత్య హేమంత్ గాంధీ చెక్ పవర్ ను అధికారులు రద్దు చేశారు. జిల్లా గ్రామపంచాయతీ అధికారి కేపి చంద్రశేఖర్ చరవాణి ద్వారా వివరణ కోరగా పంచాయితీలో నిధుల దుర్వినియోగం జరగడం వాస్తవమేనని మా అధికారులు నిర్ధారణ చేశారని తెలిపారు.పంచాయతీ అభివృద్ధికి ఇచ్చిన నిధులను స్వాహా చేయడం చట్ట విరుద్ధమని,దుర్వినియోగం అయిన పంచాయితీ నిధులు 25,54,258 లక్షలను రికవరీ చేస్తామని అన్నారు. పంచాయతీ అభివృద్ధి పనులకు ఆటంకం కలగకుండా కూనవరం డిప్యూటీ ఎంపీడీవో డిడిఓ జగన్నాధ రావు,పంచాయతీ సెక్రెటరీ బిల్ మేకర్ మహమ్మద్ కాజు మొహిద్దిన్ లకు చెక్ పవర్ ను ఇవ్వడం జరిగిందని తెలిపారు.






# సమిష్టి కృషితో 2027 గోదావరి పుష్కరాలను విజయవంతం చేయాలి





- రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్
- కలెక్టరేట్‌లో గోదావరి పుష్కరాల సన్నద్ధతపై సమీక్ష
- నియోజక వర్గాల ప్రజా ప్రతినిధుల ప్రతిపాదనలు, కార్యాచరణ

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, ఫిబ్రవరి 6**:సమిష్టి కృషితో గోదావరి పుష్కరాలను 2027 వైభవంగా, భక్తులకు ఇబ్బందులు కలగకుండా విజయవంతంగా నిర్వహించడడం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి వర్యులు కందుల దుర్గేష్ స్పష్టం చేశారు.

శుక్రవారం రాజమహేంద్రవరం కలెక్టరేట్‌లో గోదావరి పుష్కరాల ఏర్పాట్లపై ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ, గత నెల 23న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన అమరావతిలో జరిగిన కేబినెట్ సబ్ కమిటీ సమావేశానికి కొనసాగింపుగానే జిల్లా స్థాయి సమీక్షను నిర్వహించినట్లు తెలిపారు. పుష్కరాల నిర్వహణలో పోలీస్, రెవెన్యూ, మున్సిపల్, దేవాదాయ, పర్యాటక , ఇరిగేషన్ , విద్యుత్, ఆర్ అండ్ బి, పంచాయతీ రాజ్ శాఖలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. త్వరలోనే రాష్ట్ర స్థాయి అధికారులు, హెచ్‌వోడీలతో పూర్తి స్థాయి కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేస్తామని తెలిపారు. నవ జనార్ధన పారిజాతం (వైష్ణవ క్షేత్రాలు), ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రాలను అనుసంధానిస్తూ పర్యాటక ప్యాకేజీలు రూపొందించ నున్నట్లు తెలిపారు. కోట్లాది మంది భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని కుంభమేళా తరహాలో ఉన్నత ప్రమాణాలతో టెంట్ సిటీలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు హోమ్ స్టే పాలసీని ప్రోత్సహిస్తూ, ఉభయ గోదావరి జిల్లాల్లోని మండువా లోగిళ్లకు ప్రాధాన్యత ఇస్తామని చెప్పారు. గోదావరి పరివాహక ప్రాంతంలో ఏ ఘాట్‌లో స్నానం చేసినా పుణ్యఫలం సమానమే నన్న విషయంపై భక్తుల్లో, ప్రజల్లోకి తీసుకువెళ్లాలన్నారు. ప్రముఖ ప్రవచనకర్తలు చాగంటి కోటేశ్వరరావు, గరికపాటి నరసింహారావుల తదితరులతో విస్తృత ప్రచారం చేపడతామని తెలిపారు.

కేంద్ర ప్రభుత్వ శాస్కి స్కీమ్ కింద రూ.97 కోట్లతో చేపట్టిన అఖండ గోదావరి పర్యాటక ప్రాజెక్టు పనులను పుష్కరాల నాటికి పూర్తి చేస్తామని మంత్రి వెల్లడించారు. పుష్కర్ ఘాట్ అభివృద్ధి, హేవలాక్ వంతెన ఆధునికీకరణ, బ్రిడ్జిలంక వాటర్ స్పోర్ట్స్, కడియం ఎక్స్‌పీరియన్స్ సెంటర్, నిడదవోలు కోటసత్తెమ్మ ఆలయ అభివృద్ధి, శెట్టిపేట బోట్ షికారు వంటి పనులు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. రోడ్ల కనెక్టివిటీ కోసం కేంద్ర ప్రభుత్వ సహకారంతో రూ.1000 కోట్లకు పైగా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. శాంతిభద్రతలు, పార్కింగ్ స్థలాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎస్పీకి సూచనలు చేశారు.జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ, పుష్కరాల ఏర్పాట్లకు సంబంధించి అన్ని పనులు బడ్జెట్ కు అనుగుణంగా, సమ్మతమైన విధానం ఉండాలన్నారు. అందుకు అనుగుణంగా ఆయా శాఖల ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు పంపే ప్రతిపాదనలు స్పష్టంగా ఉండాలని, వాటి వివరాలు హెడ్ ఆఫ్ డిపార్ట్‌మెంట్ల దృష్టికి తీసుకెళ్లి బడ్జెట్ కేటాయింపులు జరిగేలా సమన్వయం చేసుకువెళ్ల లన్నారు. పుష్కర్ ఘాట్ల వద్ద అండర్‌గ్రౌండ్ కేబుల్ వర్క్ ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు.ఎమ్మెల్సీ సోము వీర్రాజు మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం నిధులు గుర్తించి, ఆయా శాఖలు ప్రతిపాదనలు సమర్పించాలని అధికారులకు సూచించారు. మండపేట ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు మాట్లాడుతూ, నియోజక వర్గంలో గోదావరి నది ఏడు పంచాయతీల మీదుగా ప్రవహిస్తోందని, అన్ని ఘాట్లకు సమాన ప్రాధాన్యత ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ మాట్లాడుతూ, జాతీయ రహదారి మార్గాలకు అనుసంధానంగా ఉన్న అంతర్గత రహదారులపై దృష్టి పెట్టాలని, నియోజక వర్గంలో ఘాట్స్, టెంపుల్స్ అభివృద్ధి చేయాలని సూచించారు. ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణ రెడ్డి మాట్లాడుతూ, స్నాన ఘాట్ల సమీపంలో దాతలు ఇచ్చిన స్థలాల్లో ప్రధాన కార్యక్రమాల కోసం షెడ్ల నిర్మాణం చేపట్టాలని సూచించారు.

ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి మాట్లాడుతూ, పుష్కరాలకు ఇంకా 15 నెలల సమయమే ఉన్నందున ఆలస్యం చేయకుండా పనులు ప్రారంభించాలని సూచించారు. ఏ ఏ దేవాలయాలు అభివృద్ధి చేస్తున్నారో నివేదిక ఇవ్వాలన్నారు .రాష్ట్ర స్కిల్ డెవలప్మెంట్ ఛైర్మన్ బూరుగుపల్లి శేషారావు మాట్లాడుతూ, దీర్ఘకాలిక అవసరాలను దృష్టిలో ఉంచుకుని జిల్లా పరిధిలో రహదారి పనులు వేగవంతం చేయాలన న్నారు. జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ, దేవాదాయ, ఇరిగేషన్ , రహదారుల వంటి ప్రధాన శాఖల ప్రతిపాదనలపై గోదావరి జిల్లాల అధికారులతో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించాలన్నారు.ఈ సమీక్షా సమావేశంలో ఎస్పీ డి. నరసింహ కిషోర్, మున్సిపల్ కమిషనర్ రాహుల్ మీనా, ఆర్డీవోలు కె. భాస్కర్ రెడ్డి (ఇంచార్జి), రాణి సుస్మిత, కార్పొరేషన్ డైరెక్టర్లు, చైర్మన్లు, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాలు పై అవగాహన కార్యక్రమం నిర్వహించిన అడ్డతీగల సిఐ బి. నరసింహమూర్తి...





**అడ్డతీగల, పెన్ పవర్, ఫిబ్రవరి06**: శుక్రవారం అడ్డతీగల మండలం దబ్బపాలెం గ్రామంలో అడ్డతీగల సిఐ బి. నరసింహమూర్తి మరియు ఎస్సై పార్థసారథి దబ్బపాలెం గ్రామంలో గంజాయి, సైబర్ క్రైమ్స్, రోడ్డు ప్రమాదాలకు నివారణ భద్రత చర్యలు గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. యువత మాదకద్రవ్యాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, మాదక ద్రవ్యాలు వాడడం వల్ల వచ్చే అనర్ధాలు గురించి వివరిస్తూ, గంజాయి పండించటం గాని రవాణా చేయడం, నాటు సారా బట్టీలు నిర్వహించడం అమ్మడం వంటి చట్టవ్యతిరేకమైన కార్యకలాపాలకు ఎవరైనా పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని సిఐ బి. నరసింహమూర్తి తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది డబ్బా పాలెం గ్రామస్తులు చుట్టుపక్కల గ్రామాల వారు పాల్గొన్నారు.

## తొలి రోజు చండీ హోమం ఘనంగా నిర్వహణ

### చింతూరు సంతపాకల కనకదుర్గమ్మ ఆలయంలో





**చింతూరు, పెన్ పవర్ ఫిబ్రవరి 6:**చింతూరు మండలం సంతపాకల గ్రామంలో ఉన్న కనకదుర్గమ్మ వారి ఆలయంలో 27వ వార్షికోత్సవ వేడుకలలో భాగంగా తొలి రోజు చండీ హోమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉదయం నుంచి పండితుల మంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక పూజలు, హోమ కార్యక్రమాలు కొనసాగాయి. గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు, నైవేద్యాలు సమర్పించారు. చండీ హోమం ద్వారా గ్రామానికి శాంతి, సుభిక్షత కలగాలని భక్తులు ప్రార్థించారు. ఆలయం భక్తులతో కిటకిటలాడింది. ఈ వేడుకలు రాబోయే రోజులలో కూడా వైభవంగా కొనసాగనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

## గుర్తేడు మండల కేంద్రం ఏర్పాటులో ఆర్ లక్ష్మణరావు కృషి అభినందనీయం.

- గుర్తేడు సర్పంచ్ గొర్లె దుశ్శాంతుడు
- రెవెన్యూ ఇన్స్పెక్టర్ లక్ష్మణరావుకు కలెక్టర్ సమక్షంలో ఘన సన్మానం



**గంగవరం, పెన్ పవర్, ఫిబ్రవరి 6 :** గుర్తేడు మండల కేంద్రం ఏర్పాటులోలో గుర్తేడు గ్రామస్తుడు గంగవరం మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ తురక లక్ష్మణరావు నాయకత్వంలో గ్రామ ఉద్యోగులు అందించిన సేవలు అభినందనీయమని గుర్తేడు సర్పంచ్ గొర్లె దుశ్శాంతుడు అన్నారు.గుర్తేడు మండల కేంద్రం ప్రారంభోత్సవం సందర్భంగా గ్రామసర్పంచ్ గొర్లె దుశ్శాంతుడు గుర్తేడు గ్రామస్తులు జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్, ఎమ్మెల్యే శిరీషాదేవి, అధికారుల సమక్షంలో గంగవరం రెవెన్యూ ఇన్స్పెక్టర్ గా పనిచేస్తున్న తురక లక్ష్మణరావు ను ఘనంగా సన్మానించి ఆయన అందించిన సేవలను కొనియాడారు.లక్ష్మణరావు గ్రామాభివృద్ధికి ఎన్నో కార్యక్రమాలను నిర్వహించారన్నారు. గ్రామస్తులను, ఉద్యోగులను అందరిని ఐక్యం చేసి గుర్తేడు మండలం ఏర్పాటుకు విశేషమైన కృషి చేశారన్నారు. రెవిన్యూ ఇన్స్పెక్టర్ లక్ష్మణరావును జిల్లా కలెక్టర్ ప్రత్యేకించి అభినందించారు.


01
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
క్లాసిఫైడ్ యాడ్స్
కేవలం
యాడ్ 100/-కే
' ఐదు రోజులకు '
'4 సెం.మీ 4 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి


## మంచినీటి సరఫరా పనులకు శ్రీకారం -నందిగామ గ్రామంలో





**చింతూరు పెన్ పవర్ ఫిబ్రవరి 6:**నందిగామ గ్రామంలో మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటుతో పాటు గ్రామస్తులకు శుద్ధి చేసిన మంచినీటి సరఫరా కోసం కీలక చర్యలు ప్రారంభమయ్యాయి. స్థానిక రైతు బొడ్డు చంద్రరావు స్వంత ఖర్చులతో బోరు వేసి మోటారు బిగించి వేంకటేశ్వర స్వామి దేవాలయం సమీపంలో మినరల్ వాటర్ ప్లాంట్‌ను నిర్మించారు. గ్రామ ప్రజలకు మంచినీటి సరఫరా అందించేందుకు మండల పరిషత్తు నిధులతో పైపులైన్ ఏర్పాటు పనులను వైస్ ఎంపీపీ దొంతుమంగేశ్వరరావు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పులుసు బాలకృష్ణ, సీనియర్ తెలుగుదేశం నాయకులు పేనుబల్లి సాయిబాబు, చంద్ర రఘు, ఆర్డబ్ల్యూఎస్ జేఈ, రైతులు యాలం సీతయ్య, పులుసు కొండలరావు, వేలం సంతోష్ తదితరులు పాల్గొన్నారు. గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలి

-- ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి, జాయింట్ కలెక్టర్ బచ్చు స్మరణ్ రాజ్



**గంగవరం /రాజవొమ్మంగి, పెన్ పవర్, ఫిబ్రవరి 6 :** గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులు రాబోయే పబ్లిక్ పరీక్షల్లో మంచి మార్కులతో ఉత్తీర్ణులు కావాలంటే ప్రత్యేక తరగతులు నిర్వహించాలని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి, పోలవరం జిల్లా జాయింట్ కలెక్టర్ బచ్చు స్మరణ్ రాజ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం రాజవొమ్మంగి గ్రామంలోని గిరిజన సంక్షేమ శాఖ బాలికల ఆశ్రమ పాఠశాలను జాయింట్ కలెక్టర్ ఆకస్మికంగా పర్యటించి విద్యా పరిస్థితులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు విద్యార్థులను సమగ్రంగా సిద్ధం చేయాలని సూచించారు. ప్రశ్నలకు సమాధానాలు ఎలా రాయాలో ఒకటికి రెండుసార్లు అవగాహన కల్పించాలని ఉపాధ్యాయులకు ఆదేశించారు. పరీక్షలు పూర్తయ్యే వరకు ప్రతిరోజూ ప్రత్యేక తరగతులు నిర్వహించాలని, ప్రతి సబ్జెక్టుపై పూర్తి పట్టు సాధించేలా విద్యార్థులకు మార్గనిర్దేశం చేయాలని పేర్కొన్నారు. తరగతి గదులను పరిశీలించిన ఆయన, విద్యార్థుల చదువు తీరు గురించి వివరాలు తెలుసుకున్నారు. పదవ తరగతి అనంతరం ఇంటర్మీడియట్‌లో తమకు నచ్చిన విభాగాలను ఎంపిక చేసుకోవాలని, ముందుగానే లక్ష్యాన్ని నిర్దేశించుకుని ఉన్నత విద్య వైపు అడుగులు వేయాలని విద్యార్థులకు సూచించారు. భవిష్యత్‌లో ఏ రంగంలో కొనసాగాలనుకుంటున్నారో స్పష్టమైన గమ్యం పెట్టుకోవాలని ప్రోత్సహించారు. అలాగే ఉపాధ్యాయులు ప్రతిరోజూ విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధన చేయాలని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం మెనూ పక్కాగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి ఎం. సత్యనారాయణ, వెలుగు యాంకర్ పర్సన్ రామరాజు తదితరులు పాల్గొన్నారు.

# బాలికలు,మహిళల భద్రతే లక్ష్యంగా జిల్లా శక్తి బృందాలు అవగాహన




**రాజమహేంద్రవరం, పెన్ పవర్, ఫిబ్రవరి 6:** జిల్లా వ్యాప్తంగా బాలికలు,మహిళల భద్రతే లక్ష్యంగా, నేరాల నియంత్రణకు, తీసుకోవలసిన జాగ్రత్తలపై జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్ ఆదేశాల మేరకు తూర్పుగోదావరి జిల్లా శక్తి బృందాలు షార్ట్ ఫిల్మ్ వీడియోలను ప్రదర్శించి అవగాహన కలిగించారు.

స్థానిక షాడో స్కూల్ గర్ల్స్ హాస్టల్ లో ఇన్స్పెక్టర్ మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ కే. మంగాదేవి , సబ్ ఇన్స్పెక్టర్ అమీనా బేగం, శక్తి టీం సిబ్బంది అవగాహన సమావేశం నిర్వహించి మహిళా భద్రతా వీడియోలను ప్లే చేసి విద్యార్థులకు చూపించారు.

ఈ సందర్భంగా సి.ఐ మహిళా భద్రతా విధానాలు, గుడ్ టచ్, బాడ్ టచ్, సెల్ఫ్ డిఫెండింగ్ టెక్నిక్స్, సైబర్ నేరాలు, లోన్ యాప్‌లు, ట్రాఫిక్ నియమాలు, సోషల్ మీడియా మోసాలు, యాంటీ డ్రగ్స్, బాల్య వివాహాలు, శక్తి యాప్‌ల డౌన్‌లోడ్‌ల గురించి అవగాహన కలిగించారు.

# ధవళేశ్వరం బిఎస్ఎన్ఎల్ ఎక్స్ఛేంజి లో కస్టమర్ సర్వీస్ సెంటర్ ప్రారంభం




**రాజమహేంద్రవరం, పెన్ పవర్, ఫిబ్రవరి 6:** స్థానిక ధవళేశ్వరం బిఎస్ఎన్ఎల్ టెలిఫోన్ ఎక్స్ఛేంజి లో గల కస్టమర్ సర్వీస్ సెంటర్ ను బిఎస్ఎన్ఎల్ ప్రిన్సిపల్ జనరల్ మేనేజర్ , రాజమండ్రి, పలివెల రాజు శుక్రవారం ప్రారంభిం చారు. ఈ సందర్భంగా పి జిఎం మాట్లాడుతూ ధవళేశ్వరం పరిసర ప్రాంత ప్రజల కోరిక మేరకు ధవళేశ్వరం కస్టమర్ సర్వీస్ సెంటర్ను ఫ్రాంచైసీ బక్కి సురేష్ కుమార్ కు కేటాయించి, బిఎస్ఎన్ఎల్ ఫ్రాంచైసీ భాగస్వామ్యంలో ఇటువంటి మరిన్ని ఓ సి ఎస్ సి లను త్వరలో ప్రారంభిస్తున్నామని, తద్వారా వినియోగ దారులకు మరింత చేరువ అవుతామని తెలిపారు. ఈకార్యక్రమంలో డి జి ఎం లు వి సి విజయభాస్కర రెడ్డి, శైలజ,
ఏ జి ఎం లు బమ్మిడి శ్రీనివాస్, శారద, జయశ్రీ స్డే నాగార్జున పి ఆర్ ఒ వాసు సిబ్బంది ఆ సిబ్బంది సురేష్, ఆశ పాల్గొన్నారు.

# నారాయణపురం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో AI కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభం






**పెన్ పవర్ ఉంగుటూరు । ఫిబ్రవరి 06 :** విద్యార్థుల భవిష్యత్తుకు ఆధునిక సాంకేతికతే మార్గదర్శకం : ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ యాదవ్

విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే శక్తి ఆధునిక సాంకేతికతకే ఉందని ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ యాదవ్ అన్నారు. ఉంగుటూరు ఎమ్మెల్యే ధర్మరాజుతో కలిసి ఆయన ఉంగుటూరు మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా నారాయణపురం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సి.ఎస్.ఆర్ గ్రాంట్ల ద్వారా రూ.20 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన అత్యాధునిక AI కంప్యూటర్ ల్యాబ్‌ను ఎంపీ ప్రారంభించారు.

ల్యాబ్ ప్రారంభోత్సవానికి ముందు కళాశాలలో ఇండియన్ రెడ్ క్రాస్ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బ్లడ్ డొనేషన్ క్యాంపును ఎంపీ, ఎమ్మెల్యే ధర్మరాజు కలిసి రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. అనంతరం క్యాంపును సందర్శించి రక్తదానం చేసిన విద్యార్థులను అభినందించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధర్మరాజు మాట్లాడుతూ, నేటి విద్యార్థులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంలో నైపుణ్యం సాధించాల్సిన అవసరం ఉందని, ముఖ్యంగా కృత్రిమ మేధస్సు (AI) రంగం భవిష్యత్తులో కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు కూడా గ్లోబల్ స్థాయిలో పోటీ పడేలా ఇటువంటి ల్యాబ్‌లు ఎంతో ఉపయోగపడతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

అనంతరం ఎంపీ పుట్టా మహేష్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వ విద్యా సంస్కరణల్లో భాగంగా ప్రభుత్వ కళాశాలల్లో ఆధునిక సాంకేతిక వసతులు కల్పించడం అభినందనీయమని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. వసుధ, ఆప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు, నారాయణపురం, చేబ్రోలు సర్పంచ్లు దిడ్ల అలకనంద, లక్ష్మీ సునీత, కళాశాల అధ్యాపకులు, కళాశాల ప్రణాళిక అభివృద్ధి కమిటీ సభ్యులు, ఉంగుటూరు నియోజకవర్గానికి చెందిన జనసేన, టీడీపీ, బీజేపీ నాయకులు, వివిధ మండలాల అధ్యక్షులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్లు, గ్రామ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, వీర మహిళలు, తెలుగు మహిళలు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

02
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
శుభాకాంక్షలు యాడ్స్
కేవలం
యాడ్ 300/-
'పోస్టుకార్డు సైజు '
'పో. 12 సెం.మీ, వె.16 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

# సాటిలైట్ సిటీ గ్రామంలో విద్యార్థులకు కళ్ళజోళ్ళు పంపిణీ చేసిన ఎమ్మెల్యే గోరంట్ల



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, ఫిబ్రవరి 6**
మానవ అవయవాలలో కళ్ళు చాలా ప్రధానమైనవని, మొదటి దశలోనే కంటి పరీక్షలు చేయించుకుని కంటి సమస్యలను నివారించవచ్చునని రూరల్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి పేర్కొన్నారు. జాతీయ అందత్వ నివారణ కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం సాటిలైట్ సిటీ గ్రామంలో హై స్కూల్ నందు విద్యార్థులకు కంటి పరీక్షల అనంతరం ప్రభుత్వం ఉచితంగా అందించే కళ్ళజోళ్లను ఎమ్మెల్యే గోరంట్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోరంట్ల మాట్లాడుతూ జాతీయ అంధత్వ నిర్మూలనలో భాగంగా విద్యార్థులందరికీ కంటి పరీక్షలు నిర్వహించామన్నారు. కంటి పరీక్షల అనంతరం సుమారు 400 మంది విద్యార్థులకు ఉచితంగా కళ్ళజోళ్ళు పంపిణీ చేసారు. మంచి నాణ్యతతో కూడిన కళ్ళజోళ్ళు విద్యార్థులకు అందిస్తున్నామని, కళ్ళజోడు తప్పకుండా వాడాలని సైటు పెరగకుండా ఉంటుందని తెలిపారు. డాక్టర్లు సూచించిన విధంగా పోషకాలు లోపం లేకుండా మంచి ఆహారం తీసుకోవాలన్నారు. మార్చి నెల చివరిలో గ్రామంలో భారీ ఎత్తున మెడికల్ క్యాంపు నిర్వహిస్తానని, క్యాన్సర్, గుండె, ఊపిరితిత్తులు, మొదలగు అన్ని వ్యాధులకు పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేస్తానన్నారు. సాటిలైట్ సిటీ తన దత్తత గ్రామమని అభివృద్ధితోపాటు ప్రజల ఆరోగ్యంపై కూడా ప్రత్యేక శ్రద్ధ వహిస్తానని తెలిపారు.


గ్రామంలో లక్ష్మి నారాయణ ఎల్.వి.ప్రసాద్ ఐ హాస్పిటల్ సహకారంతో ఆటో కార్మికులకు నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే గోరంట్ల సందర్శించారు. వైద్య పరీక్షల అనంతరం ఉచితంగా కళ్ళజోళ్ళు పంపిణీ చేయడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని ఆటో కార్మికులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో హై స్కూల్ హెచ్.మ్ ప్రశాంతి, డాక్టర్ రోహితా, ఓ.ఏ డాక్టర్ సాంబాయ్య, సి.హెచ్.ఓ వెంకటలక్ష్మి, నిచ్చెన కోళ్ళ సత్తిబాబు, ఎమ్మెస్సార్ శ్రీను,
స్కూల్ చైర్మన్ గెద్దాడ కృష్ణ, చౌడాడ లాజర్, పెంకె కోటేశ్వరరావు, ఆటో యూనియన్ ప్రెసిడెంట్ పితాని శ్రీనివాస్, కొత్తకోట శ్రీనివాస్, బుడిగి సురేష్, పుచ్చ శ్రీను, మడగల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# పనసలపాలెం డిప్యూటీ వార్డెన్ బాధ్యతల నుండి తొలగింపు




**వై రామవరం, పెన్ పవర్, ఫిబ్రవరి 6:** మండలంలోని పనసల పాలెం ఆశ్రమ ఉన్నత బాలుర పాఠశాల డిప్యూటీ వార్డెన్ ను విధుల నుండి తొలగిస్తున్నట్లు డిప్యూటీ డైరెక్టర్ రుక్మాండయ్య మెమో జారీ చేశారు.

ఈ నెల నాలుగవ తేదీన రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ సోల్ల బొజ్జి రెడ్డి పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారని తెలిపారు. ఈ తనిఖీ సమయంలో డిప్యూటీ వార్డెన్ పాఠశాలలో లేడని, వేరొకరికి చార్జీ ఇవ్వలేదని, స్టోర్ రూమ్ తాళాలు తన వెంట తీసుకువెళ్లాడని ఎస్టీ కమిషన్ చైర్మన్ డిప్యూటీ డైరెక్టర్ కు ఫిర్యాదు చేశారు. వసతి గృహంలో విద్యార్థులకు మెనూ ప్రకారం ఆహారం అందడం లేదని ఆరోపించారు. విద్యార్థులకు బలవర్ధకమైన ఆహారం అందించడం లేదన్నారు. రికార్డులు సక్రమంగా మైంటైన్ చేయడం లేదని ఆరోపించారు. ఎస్టి కమిషన్ చైర్మన్ ఫిర్యాదు మేరకు డిప్యూటీ వార్డెన్ ను తొలగించి, ఒకరికి బాధ్యతలు అప్పగించాలని డిడి మెమోలో ఆదేశించారు. ఈ ఉత్తర్వులను వెంటనే అమలు చేయాలని అసిస్టెంట్ ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్ అడ్డతీగల లను డిడి ఉత్తరంలో పేర్కొన్నారు.



GOVERNMENT OF ANDHRA PRADESH
TRIBAL WELFARE DEPARTMENT
OFFICE OF THE DEPUTY DIRECTOR (TW),POLAVARAAM DIST., RAMPACHODAVARAM
Cell No:9490957015,Whatsup No:9100909442,MailId:ddtw.rcv@gmail.com

Rc.No.T5/DDTW/52/2026 Date:05.02.2026

MEMO

Sub: TWD – Education – Polavaram District – Rampachodavaram – Visit of Hon'ble Chairman, AP ST Commission - Certain lapses found against the Head Master & Dy.Warden, TWAHS Panasalapalem - Explanation - called for - Regarding.

Ref: Visit report of the Hon'ble Chairman, ST Commission, A.P., Vijayawada on Dt:04.02.2026.

-oOo-

In the reference cited, the Hon'ble Chairman, ST Commission, A.P., Vijayawada has visited TWAHS, Panasalapalem on dt.04.02.2026 and noticed certain lapses found against the Head Master & Dy.Warden, TWAHS Panasalapalem.

1 Prescribed menu not implemented
2 Records not maintained properly.
3 Not take care about health and Hygienic food.
4 At the time of visit the Dy.Warden was not available in the school premises without in-charge arrangements and the store room was locked. The keys were not available at the time of visit.

In view of the above circumstances, the Headmaster, AHS, Panasalapalem, Y.Ramavaram mandal is hereby instructed to with draw the services of the present Dy.Warden immediately and allot the duties of the Dy.warden to the another teacher of the school.

The Assistant Tribal Welfare officer, Addateegala is instructed to implement the instructions without any deviation.

Any deviation noticed in this regard viewed seriously.

Deputy Director(TW),
Polavaram Dist., Rampachodavaram

To
The Head Master, TWAHS, Panasalapalem.
Copy to the ATWO concerned.
Copy submitted to the Hon'ble Chairman, ST Commission, A.P., Vijayawada for kind information.
Copy submitted to the Project Officer, ITDA, Rampachodavaram for favour of information.

# బాల్యవివాహరహిత సమాజమే లక్ష్యం..





✷ ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ..

**కోరుకొండ, పెన్ పవర్, ఫిబ్రవరి 6:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బాల్యవివాహరహిత ఆంధ్రప్రదేశ్ సాధనలో శుక్రవారం ఉదయం కోరుకొండలో అధికారులకు మరియు గ్రామ స్థాయి సిబ్బందికి ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాజానగరం నియోజకవర్గం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ జనసేన పార్టీ నా సేన కోసం నా వంతు రాష్ట్ర కమిటీ కో-ఆర్డినేటర్ శ్రీమతి బత్తుల వెంకటలక్ష్మి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ మాట్లాడుతూ, బాల్య వివాహ నిరోధక చట్టం-2006 ప్రకారం అమ్మాయికి 18, అబ్బాయికి 21 ఏళ్లు నిండకుండా వివాహం చేయడం నేరమని స్పష్టం చేశారు. చట్టరీత్యా నేరం అని ప్రజలకు ఈ కార్యక్రమం ద్వారా తెలియాజేశారు. గ్రామ స్థాయి గ్రామ మహిళా పోలీసులు మరియు అంగన్‌వాడీ కార్యకర్తలు తమ పరిధిలోని కిశోర బాలికల వివరాలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు. ముఖ్యంగా బడి మానేసిన పిల్లల విషయంలో ప్రత్యేక నిఘా ఉంచాలని, వివాహాల సమాచారం అందిన వెంటనే 1098 లేదా 181 టోల్ ఫ్రీ నంబర్లకు ఫిర్యాదు చేయాలని కోరారు. ప్రతి గ్రామంలో బాలల పరిరక్షణ కమిటీలను బలోపేతం చేయాలనీ, వివాహాల రిజిస్ట్రేషన్‌ను తప్పనిసరి అనుసరించాలని కోరారు. బాల్య వివాహాల వల్ల కలిగే అనారోగ్య సమస్యలు, ప్రసూతి మరణాల గురించి గ్రామాల్లో అవగాహన సదస్సులు నిర్వహించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా పలువురు గర్భిణీ స్త్రీలకు జనసేన పార్టీ నా సేన కోసం నా వంతు రాష్ట్ర కమిటీ కో-ఆర్డినేటర్ శ్రీమతి బత్తుల వెంకటలక్ష్మి సామూహిక సీమంతం చేసి వారికి శుభాకాంక్షలు తెలియజేసారు. మరియు కోరుకొండ మండల పరిధిలో గల ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న మెరిట్ విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేసారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్, మండల అభివృద్ధి అధికారి ఎంపీడీఓ మరియు ఐ.సి.డి.ఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్, సీడీపీఓ అధికారులు సచివాలయ సిబ్బంది, ఆశా వర్కర్లు, స్వయం సహాయక సంఘాల ప్రతినిధులు మరియు జనసేన, తెలుగుదేశం, బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉత్తమ ఫలితాలు సాధించాలి



**రంపచోడవరం శాసనసభ్యురాలు శిరీష దేవి**

**గంగవరం, పెన్ పవర్, ఫిబ్రవరి 6:** రానున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధనకు ఉపాధ్యాయులు విద్యార్థులు కృషి చేయాలని రంపచోడవరం శాసనసభ్యురాలు మిరియాల శిరీష దేవి సూచించారు. శుక్రవారం స్థానిక ఆశ్రమ బాలిక ఉన్నత పాఠశాలను ఆమె అకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థులతో ముచ్చటించారు. విద్యార్థుల తో మాట్లాడుతూ కష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధించుకోవడం ద్వారా భవిష్యత్తుకు నాంది వేసుకోవాలన్నారు. అలాగే వసతి గృహంలో అందుతున్న పలు సదుపాయాల గురించి విద్యా బోధన గురించి విద్యార్థిని అడిగి తెలుసుకున్నారు. మెనూ సక్రమంగా అమలు జరుగుతున్నది లేనిది అడిగారు. ఆమె వెంట ఎంపీడీవో లక్ష్మణరావు ,మాజీ ఎంపీపీ డాక్టర్ తీగల ప్రభ ,ప్రధానోపాధ్యాయురాలు ఝాన్సీరాణి, ఉపాధ్యాయులు ఉన్నారు

